నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023 | MEDAK | పేజీలు PAGES : 12

- ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తాం
- హుస్నాబాద్, జనగామ, మానకొండూరులోనూ బీఆర్ఎస్ దే గెలుపు




12




'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# బీఆర్ఎస్‌దే విజయ దుందుభి

- సంక్షేమం, అభివృద్ధే మా విజయానికి సోపానాలు
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ 50ఏండ్లు వెనక్కి
- రాత్రిపూట కరెంట్, పాముకాటు, కరెంట్ షాక్‌లే..
- 3 గంటల కాంగ్రెస్ కావాలా..? 24గంటల బీఆర్ఎస్ కావాలా..?
- నాణ్యమైన 24గంటల కరెంట్ కావాలంటే కారుకు ఓటు వేయాలి
- కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే పత్తాలేని ఐదు గ్యారంటీలు.
- కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మోటర్లకు మీటర్లు పెడతామంటున్నారు.
- గొంతులో ప్రాణం ఉండగా మోటర్లకు మీటర్లు పెట్టనంటున్న సీఎం కేసీఆర్

'అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి ఖాయం. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ పార్టీ విజయం సాధిస్తుంది. హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ విజయం పక్కా. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్నాయి. నాడు తాగునీటి కష్టాలు ఉండే.. ఇవాళ ఆ బాధలు తీర్చుకున్నాం. సాగునీటి కష్టాలు తీరాయి..రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లకు ఉపాధి కల్పించే విధంగా ప్రగతి సాధించాం. కాంగ్రెస్ అంటే మోసం, నమ్మక ద్రోహం... సీఎం కేసీఆర్ అంటే నమ్మకం' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ 50 ఏండ్లు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా.? 24 గంటలు సరఫరా చేసే బీఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా కరువు కాటకాలు, వలసలకు నిలయంగా ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదన్నారు. రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారని చెప్పారు. 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

– సిద్దిపేట, నవంబర్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



మెదక్‌లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి తీసుకుంటున్న సిబ్బంది

# పోలింగ్‌కు వేళాయె..

3

## మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు



కీలకమైన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నది. దీనికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 7నుంచి సాయంత్రం 5వరకు ఓటింగ్ జరగనున్నది. జిల్లాలో మెదక్, నర్సాపూర్ రెండు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో అర్బన్‌లో 65 పోలింగ్ కేంద్రాలు, రూరల్‌లో 514 కేంద్రాలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సామగ్రితో సిబ్బంది బుధవారం సాయంత్రం కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 4,40,341 మంది ఓటర్లు ఉన్నారు. 428 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నీడలో పోలింగ్ జరగనున్నది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మెదక్ నియోజకవర్గంలో 13 మంది, నర్సాపూర్ నియోజకవర్గంలో 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించారు. పోలింగ్ కేంద్రాలను ఓటర్లు గుర్తించేలా ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల్లో వృద్ధులు, దివ్యాంగులను కేంద్రాలకు తీసుకువచ్చేలా వాహనాలను అందుబాటులో ఉంచారు.

–మెదక్(నమస్తే తెలంగాణ)/నర్సాపూర్,/రామాయంపేట నవంబర్ 29

- 4,40,341 మంది ఓటర్లు
- 428 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- ఇప్పటికే ఇంటింటికీ పోల్ చీటీలు అందజేత
- ఉదయం 7నుంచి సాయంత్రం 5వరకు ఓటింగ్
- అసెంబ్లీ ఎన్నికల బరిలో 24మంది అభ్యర్థులు
- పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

# పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

- ఉదయం 5.30గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్

- సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్
- అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



2

నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేశ్

# ప్రజలు స్వేచ్ఛందంగా ఓటేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా
- ఓటు హక్కు వినియోగించుకోవడానికి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాం
- పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో అందరూ ఉండాలి
- 13 రకాల గుర్తింపు కార్డులు వినియోగించి ఓటేయవచ్చు

2